పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS

Department of Municipal Administration & Urban Development, GoAP

శ్రీ చిన్న తాతయ్య,

మిషన్ డైరెక్టర్, మెప్మా.

సర్క్యులర్ నెంబర్ : 450/D2/NUHM/2014-15 తేది; : 18.04.2017

విషయము: హెల్త్ & న్యూట్రిషన్ —మహిళా ఆరోగ్య సమితి — "ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవం" – 25 ఏప్రిల్ 2017 - విధి విధానాలపై మార్గదర్శకాలు జారీ చేయుట —— గురించి.

సందర్భము: 1. సర్క్యులర్ నెంబర్ : 450/D2/NUHM/2014-15, అన్-టైడ్ ఫండ్ ఉపయోగించుట కోరకు విధి విధానాలు తేది; : 15 .03.2017 మిషన్ డైరెక్టర్ మెప్మా వారి నుండి పథకసంచాలకులకు,

************

ప్రతీ ఏటా ఏప్రిల్ 25 నాడు మలేరియా నివారణా మరియు నియంత్రణ యొక్క ఆవశ్యకతను మరియు దీని ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కల్పించుటకు ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సర ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవపు థీమ్ "**మంచి కొరకు మలేరియాను అంతమొందిద్దాం**" (**End Malaria for Good**).

ప్రతీ సంవత్సరం 4.00 లక్షల ప్రాణాలను బలిగొంటున్న మలేరియా నివారణకు మరియు నియంత్రణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2000 సంవత్సరము నుండి విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు మరియు నివారణా చర్యలను చేపడుతుంది.

పేదరిక నిర్మూలనలో ఆరోగ్య పరిరక్షణ అనేది అత్యంత కీలకముగా భావించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పట్టణాలలో మలేరియా నివారణకు మెప్మా సంస్థ మరియు జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ వారి సహకారముతో మహిళా ఆరోగ్య సమితుల భాగాస్వామ్యముతో మలేరియా నివారణకు అవసరమైన అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయనుంది. మరియు కాల్వల ప్రక్కన, చెరువుల ప్రక్కన, డ్రైనేజీల ప్రక్కన మరియు డంపింగ్ యార్డ్ ప్రక్కన నివసిస్తున్న నిరుపేదలకు మహిళా ఆరోగ్య సమితుల లోని అన్-టైడ్ ఫండ్ నుండి దోమతెరలను అందించుటకు సిద్ధమైనది. ఈ కార్యక్రమము జిల్లా మలేరియా నివారణా అధికారి, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల డాక్టర్, పట్టణ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు టి.ఎల్.ఎఫ్ సభ్యుల సహకారముతో సంఘ సభ్యులకు మరియు ప్రజలకు విస్తృత అవగాహనను కల్పించవలసినదిగా కోరడమైనది.

మలేరియా వ్యాధి లక్షణాలు:

- చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీత జ్వరం,
- రోజు మార్చి రోజు జ్వరం రావడం
- చెమటలు ఎక్కువగా పట్టి జ్వరం తగ్గడం.

పై లక్షణాలున్న వ్యక్తులు తక్షణ వైద్యుడ్ని సంప్రదించి మెరుగైన వైద్య చికిత్స తీసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. నీరు వున్న తొట్టెలు, ఇతర పాత్రలు మూతలు పెట్టాలి.
2. నీటి కుళాయిలు లీకు కాకుండా చూసుకోవడం,
3. పూర్తి శరీర భాగాన్ని కప్పిఉంచే దుస్తులు వాడటం,
4. నీటి ట్యాంకర్లను, తొట్టెలను వారానికి ఓ సారి శుభ్రపరచుకోవాలి.
5. తప్పనిసరిగా దోమ తెరలను వాడాలి.
6. సాయత్రం సమయాల్లో కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి.
7. మలేరియా సిబ్బందితో ఇంటిని పిచికారి చేయించు కోవాలి.
8. ఇంట్లో పనికిరాని చెత్తను ఉంచరాదు.
9. పరిసర ప్రాంతాల్లో బంతి, పుదినా చెట్ల మొక్కలను పెంచుకోవాలి.
10. మరుగుదొడ్డి గాలి గొట్టానికి మెష్ ఏర్పాటు చేయాలి.
11. అనాఫిలిష్ దోమలు, మంచినీటి నిల్వలో పెరిగి, మలేరియా వ్యాధిని వ్యాపింపజేస్తాయి.

డెంగీ జ్వరం:

దోమకాటు వళ్ళ డెంగీ జ్వరం ప్రభలుతుంది. డెంగీ దోమ ద్వారా కీళ్ళనోప్పులు, కండరాల నొప్పులు, కంటి లోపల భాగంలో నొప్పులు ఉండవచ్చు. ఆడ ఈడిస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. గర్భిణీలు, చిన్న పిల్లలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువ. ఈ వ్యాధిని నిర్ధారించడానికి ర్యాపిడ్ కిట్ తో ప్రిజమ్టివ్ టెస్ట్, ఎంఎసీ ఎలిసా పరీక్షలను నిర్వహిస్తారు. ప్లేట్స్(plates) సంఖ్య తగ్గిపోవడం వలన ఆసుపత్రిలో చికిత్స చేయాల్సి వుంటుంది. దీనిని టైగర్ దోమగా పిలుస్తారు. ఇంటిలోపల, ఆవరణలో వుంటూ పగటి పూట మాత్రమే ఇవి కుడతాయి. ఒకటి కంటే ఎక్కువ సార్లు డెంగీ జ్వరం ప్రభలే ప్రమాదం వుంది. డెంగీ జ్వరం వచ్చిన వారిలో 80 శాతం మందికి ఈ వ్యాధి దానంతట అదే తగ్గిపోతుంది. డెంగీ వ్యాధి లక్షణాలుంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరిక్షలు చేయించుకోవాలి.

చికెన్ గున్యా:-

చికెన్ గున్యా వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిన ఈడిస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి ప్రబలుతుంది. దోమ కుట్టిన 3 నుంచి 12 రోజుల మధ్యలో జ్వరం వస్తుంది. తలనొప్పి, వాంతులు, వికారంతో హఠాత్తుగా వచ్చే జ్వరం కీళ్ళ నొప్పులు వస్తాయి. చేతివేళ్లు, కీళ్ళ నొప్పులతో నిలబడలేని పరిస్థితి వస్తుంది. జ్వరం తగ్గినప్పటికి నొప్పులు చాలా కాలం బాధిస్తాయి. నెక్ ఎలీసా పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారు. ప్రత్యేక మందులు వాడతారు. మురుగు కాల్వల్లో చెత్త, చెదారం వేయకుండా చూసుకోవాలి. దోమలు రాకుండా చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధి వ్యాపించకుండా రక్షించుకోవచ్చు. ఇంటి పరిసర ప్రాంతాల్లోని చిన్న చిన్న నీటి నిల్వల్లో పెరిగి డెంగీ, చికెన్ గున్యా వ్యాధులను ఈడిస్ దోమల కాటు కారణంగా వ్యాపింప చేస్తాయి.

అందువలన అన్ని జిల్లాల పథక సంచాలకులు మరియు జి.వి.ఎం.సి. పథక అధికారులు పైన తెల్పిన వివరాలను మహిళా ఆరోగ్య సమితులలో (మాస్ లలో) మరియు స్వయం సహాయక సంఘాలలో, ఎస్.ఎల్.ఎఫ్.లలో మరియు టి.ఎల్.ఎఫ్.లలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించవలెను. మరియు ఈ సందర్బర్భముగా పై జిల్లాలలో మీరు చేపట్టిన కార్యక్రమాల వివరాలను హెడ్ ఆఫీస్ నకు తెలియపరచ వలెను.

sd [signature]
మిషన్ డైరెక్టర్ వారి తరపున

[signature] 18/4/17 మెప్మా

వరకు: అన్ని జిల్లాల పథక సంచాలకులు,

మరియు వి.ఎం.సి. మరియు జి.వి.ఎం.సి. పథక అధికారులకు

మరియు కమీషనర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు మిషన్ డైరెక్టర్ ఎస్.యు.హెచ్.ఎం.

audited